# యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అపొ॥కా॥

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu@yahoo.co.in

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 12 | ఎడిటర్ : **వై. కనకరాజు** | 2007 ఫిబ్రవరి 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


# శాసనకర్త



**యెహోవా మన శాసనకర్త**
(యెషయా 33:22)

**తండ్రియైన దేవునిని, ప్రభువైన యేసుక్రీస్తును శాసనకర్తలుగా వర్ణిస్తూ....**

ప్రియమైన దేవునివారలారా!

సర్వసృష్టికి అధిపతి దేవుడని నమ్ముటకు ఆస్తికులకు (దేవుని నమ్మినవారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే సర్వలోకాలను పాలించువాడని, ఆయన చిత్తమును అందున్నవన్నియు నెరవేర్చుచున్నవని సృష్టిని గూర్చి ఆలోచిస్తే తెలుస్తుంది. చరాచర సృష్టి అంతయు ఒక క్రమబద్ధంగా చలించుట ఆలోచించువారికి బహు ఆశ్చర్యకరమైన సంగతి. వాటిని అంత సక్రమంగా నడుపు దేవుని శాసనాలెంత ఆశ్చర్యకరమైనవో, ఆయన ఎంతటి ఆశ్చర్యకరుడో సామాన్యుల ఊహాకు అందని విషయం. సూర్య, చంద్ర, నక్షత్ర, గ్రహాలలో కొన్ని భూమికంటే అనేక రెట్లు పెద్దవి. అంతటి ఘనమైన వాటిని ఒక క్రమప్రకారం త్రిప్పు దేవుని కట్టడ (శాసనం) మరెంతటి గొప్పదో గదా! దేవుని గూర్చి ఆలోచించునపుడు పై విషయాలను గూర్చి ఒకసారైనా ఆలోచించాలి. అలా ఆలోచించు వారికి మాత్రమే దేవుని యొక్క లక్షణాలు బోధపడతాయి. మామూలుగా అవసరాలు తీర్చుకొనుటకు దేవుని తలంచువారు ఆయనను అర్థం చేసుకొనుట బహు కష్టం. కాబట్టి దేవుని గూర్చియు ఆయన శాసనాలను గూర్చియు ఆలోచించువారు ఆయన మహిమాన్విత శక్తిని ఎరుగుటకు బైబిలును ధ్యానించుట కంటే సులువైన మార్గం మరొకటి లేదని, అది దేవుని గ్రంథమని క్రైస్తవుల అభిప్రాయం. శాసనకర్తయైన దేవుని తత్వం తెలుసుకొనుటకు బైబిలునందున్న కొన్ని వచనాలను ధ్యానిస్తూ ముందుకు సాగుదాం....

ముందుగా మానవ నివాస యోగ్యమైన భూగోళమును గూర్చి దేవుని గ్రంథములో వున్న **భూమిని ఆయన నరులకిచ్చి యున్నాడు** (కీర్త 115:16)

పై దేవుని వాక్యం చదువు వారికి సామాన్యంగానే కనిపిస్తుంది. దాన్ని ధ్యానిస్తే మనందరకు నివాసయోగ్యంగా ఆయన భూమిని ఇచ్చినట్లు అర్థం. నేటి శాస్త్రవేత్తలు విశ్వంలో గల అనేక గ్రహాలలో మనవంటి వారున్నారేమోనని వెతుకుతున్నారు. దాని కోసం కోట్లాది రూపాయల వ్యయంతో తయారుచేయబడిన రాకెట్లను, టెలిస్కోపులను వినియోగిస్తున్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగిననూ, విశ్వంలో ఇంతవరకు భూమిపై వున్నటువంటి జీవజాలాన్ని కనుగొనలేకపోయారు. అంటే ఇప్పటివరకు విశ్వంలో మనవంటి జీవజాలాలు లేనట్లుగానే పరోక్షంగా అంగీకరించవలసి వస్తుంది. గ్రహాలను పరీక్షించు అవకాశం మానవులకు లేకపోతే గ్రహాలలో మానవులు లేరను సంగతి నమ్మటెట్లు? అందువలన దేవుడే మానవులకు విశ్వాన్ని పరిశోధించు జ్ఞానం దయచేస్తున్నాడని నమ్మవచ్చును. ఎందుకంటే పరిశోధించి

2లో

## వైఎస్ రాబోవు కాలానికి ప్రణాళిక ఇప్పటి నుండే వేయాలా?




క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : వై.ఎస్.ముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రకటించిన, ప్రకటిస్తున్న పాలనాపరమైన విధివిధానాలు ప్రజలకు ఆహ్లాదాన్నిస్తున్నాయనుటకు సందేహపడక్కరలేదు. ప్రతిపక్ష ఎదురుదాడుల్ని సమర్థవంతంగా త్రిప్పికొడుతూ వాగ్దానాలను నెరవేర్చుటకు ఆయన నిరంతర

2లో

## ఘనంగా జరిగిన 'పర్ణశాలల పండుగ'

అపొ॥యనమల ఐజక్ నిర్వహించిన 'పర్ణశాలల పండుగ' 2007 ఫిబ్రవరి 8 నుండి 11వరకు ఆనందపురం జంక్షన్ విశాఖలో ఘనంగా జరిగాయి. మూడురోజులలోనూ దేవుని సువార్త ఆంధ్రాలో వివిధ ప్రాంతాల వారిచే బహుఘనంగా బోధింపబడింది. విశ్వాసులు సభలకు వెల్లువలా వచ్చారు. అపొ॥ఐజక్ చిరునవ్వుతో సభలను సునాయాసంగా ఘనంగా జరిపారు. బ్రదర్ యేసన్న సభలో ప్రసగించారు. ఆదివారం అపొ॥ ఐజక్ స్థాపించిన స్థానిక ఎంవిపి చర్చిలోని ఆరాధనను సువార్త సభలోనే జరిపారు. 11వ తేదీ ఆదివారం ఉదయం

2లో




# ఇది ఇప్పుడే లేకపోతే మరెన్నటికీ లేదు...

## 3రోజుల శిక్షణా సదస్సు

తేదీలు : 20 నుండి 22 మార్చి, 2007
సమయం : ఉ॥ 9 నుండి సా॥ 5 వరకు
స్థలము : కళావాహిని ఆడిటోరియం (ఎ/సి), పోర్ట్ ట్రస్ట్, వైజాగ్


రిజిస్ట్రేషన్ రుసుము : రూ. 150/-
సంప్రదించుటకు ఆలస్యం చేయకండి !

వివరాలకు
**పాస్టర్ ఎం.ఎ.పాల్**
క్రైస్ట్ చర్చ్, 50-50-36, టి.పి.టి.కాలనీ,
విశాఖపట్నం - 13,
ఫోన్ : 9393106393


## అపార్టుమెంటు వాసులకు ఆనందాన్నిచ్చే జీవో -86

జీవో-86తో అపార్టుమెంటు వాసులకు తీరనున్న ఇక్కట్లు. హైదరాబాద్ తరహాలో గ్రేటర్‌విశాఖ మరియు విజయవాడ కార్పొరేషన్లో అమలుకు ప్రభుత్వం సన్నాహాలు. దీనితో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు కనబడుతోందని తెలుస్తోంది. విశాఖవాసులకు అపార్టుమెంట్లు కొనుగోలు వల్ల కలిగే కష్టాలు తీరనున్నాయని భావిస్తున్నారు. బిల్డర్ల అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టవేయుటకు గ్రేటర్‌విశాఖ అధికారులు అనేకచోట్ల చర్యలు తీసుకుంటున్నట్లు కనబడుతోంది. గ్రేటర్ విశాఖ కొత్తపాలకవర్గం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అపార్టుమెంటు ఓనర్లు కోరుతున్నారు. గ్రేటర్ విశాఖ తొలి ప్రజాప్రతిని ధులు కూడా ఈ విషయంలో మరెక్కువ చొరవచూపాలని కోరుకుంటున్నారు.

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన**




(మొదటి పేజీ తరువాయి...)

తెలుసుకొన్నప్పుడే కదా మానవులు తన గ్రంథాన్ని నమ్ముటకు అవకాశం మరెక్కువని భవిష్యత్తు ఎరిగిన దేవుడాయన. ఇంతటి తెలివితేటలు మానవులకే ఎందుకని మానమాలోచిస్తే మనం ఆయన స్వరూపం, ఆయన పోలికని బైబిలు తెలియజేస్తుంది. ఆయనస్వతంత్రుడైనట్లుగానే ఆయన పిల్లలమైన మనలను కూడా ఆయన స్వతంత్రులగానే చేసినట్లును బైబిలు చెప్తుంది. బైబిలును బట్టి భూమిపై నరులున్నారని మరే గ్రహంలోనూ ఉండబోరని క్రైస్తవులు సంపూర్ణంగా నమ్ముటకు, నమ్మి అనేకులకు ప్రకటించుటకు ఆధారమేర్పడింది. విశ్వంలో భూమిపై మాత్రమే నీరున్నదని, ఆ నీటివలనే వృక్ష, జీవజాతులు మనుగడ సాగిస్తున్నాయని తెలుసుకుంటున్నాం. భూగోళం దేవుని చిత్తాన్ని (ఉద్దేశ్యాన్ని) చక్కగా మానవుల పట్ల నెరేవరుస్తూ తగిన ఆహారాన్ని, ఇతర అనేక అవసరాలను తీర్చువాటిని అందిస్తున్నదని తెలియనివారెవరు?

**ఎట్లనగా భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును** (హెబ్రీ 6:7)

ప్రియులారా! పై దేవుని వాక్యం బైబిలునందు ఎప్పటిది? సుమారు క్రీ॥శ॥ మొదటి శతాబ్దంలో వ్రాయబడిందని బైబిలు పండితుల అంచనా. అప్పటి మానవులకు ఇప్పుడు మనకున్నంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి లేదు. అయినా భూమి వర్షాన్ని పీల్చుకుని సస్యశ్యామలమై మనకొరకు ఫలిస్తుందని వ్రాయబడింది. వ్రాసిన వాడు పౌలైనా, వ్రాయించినవాడు దేవుడే సుమా!ఎందుకనగా దేవునికి మాత్రమే పై విషయం తెలుసు గనుక! పౌలు కంటే ముందున్న ప్రవక్తల ద్వారా దేవుడు వ్రాయించిన మరొక వచనం బైబిలు నుండి చూడండి..

**ఆయన ఆజ్ఞ ఇయ్యగా జలరాశులు ఆకాశమండలములో పుట్టును, భూమ్యంత భాగములలో నుండి ఆయన ఆవిరి ఎక్కజేయును. వర్షము కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును, తన ధనాగారములలో నుండి గాలిని రావించును.** (యిర్మియా 10:13)

పై మాట క్రీ॥పూ॥ సుమారు 800 సంవత్సరాల క్రితందని అంచనా. ఆలోచిస్తే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. అప్పటి దినాలలో అంత ఖచ్చితంగా వర్షం కురియుటకు కారణం వ్రాయబడింది. అప్పటి మానవులకు అది అందని జ్ఞానం. నేటి దినాలలో వున్న మనకైతే శాస్త్రజ్ఞుల వల్ల తెలియజేయబడింది. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి శాస్త్రవేత్త కనుగొన్న విషయాన్ని మనం వెంటనే ఎటువంటి సందేహం వ్యక్తపరచక నమ్ముతాం. దేవుని గ్రంథంలో ఇటువంటివనేక విషయాలు చదివి, గ్రహించి, ధ్యానిస్తే మనకంటే ఆధ్యాత్మిక విజ్ఞులెవరుంటారు! ఆలోచించండి.

దేవుని శాసనాన్ని భూమి ఎంత చక్కగా నెరవేరుస్తుందో, దానిని బట్టి దేవుని ఆశీర్వాదం ఎంతగా పొందుతుందో లేఖనాలలో గల కొన్నింటిని చూశారు. మనం దేవుని ఆశీర్వాదాలు పొందక పోవుటకు కారణం ఏంటని ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా? లేక దేవునిపై నిందలేస్తున్నామా? సరిచేసుకుందాం. మనలో అనేకులు దైవాశీర్వాదాలు పొందకపోవుటకు కారణం దేవునిని దేవునిగా మహిమపరచకపోవుటయే! సర్వసృష్టి ఆయన శాసనాన్ని పాటిస్తుంది. ఆయన రూపంలో చేయబడి స్వతంత్రులమైన మనం ఆయన శాసనాన్ని ధిక్కరించుటయే శ్రమలకు కారణం అని సులువుగా గ్రహించవచ్చు. సర్వ సృష్టి ఆయన శాసనాన్ని సక్రమంగా పాటిస్తున్నట్లు బైబిలునందు అనేక సంగతులు వ్రాయబడ్డాయి.

వాటన్నింటిని అర్థం చేసుకొనునట్లు మానవులకు తగిన జ్ఞానం, బుద్ధి, వివేకం అనుగ్రహించుటకు ప్రభువైన యేసుక్రీస్తు దేవునికి మనకు మధ్యవర్తిగా ఈలోకానికి వచ్చినట్లు క్రైస్తవులు తలంచుటకు యేసుక్రీస్తు గురించి బైబిలునందున్న వచనాలే సాక్ష్యం.

**మనము సత్యవంతుడైన వానిని** (తండ్రియైన దేవునిని) **ఎరుగవలెనని దేవుని కుమారుడు** (ప్రభువైన యేసుక్రీస్తు) **వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగుదుము** (1 యోహాను 5:20)

యేసుక్రీస్తే దేవుని వాక్యమని, ఆ వాక్యమే శరీరధారియై మన మధ్య నివసించెనని చెప్పిన బైబిలునందున్న వాక్యాలు మనకు తెలుసు. "నీ (దేవుని) వాక్యము (యేసుక్రీస్తు) వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును అని బైబిలు సాక్ష్యమిస్తుంది.

బైబిలు ప్రపంచానికి వెల్లడి అయిన సంవత్సరాల తరువాతనే మానవులు విశ్వానికి, లోకానికి సంబంధించిన అనేక అత్యద్భుత ఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికపరంగా చేశారని చరిత్రను చూస్తే సులువుగా తెలుస్తుంది.

మనకోసం మనమున్న భూమిని గూర్చి దేవుని శాసనంలో కొన్నింటిని ఇంతవరకు మనం ధ్యానించాం. ఆ శాసనకర్త శాసనాలనెన్నింటినో రాబోయే 'క్రైస్తవనాడు'లలో వివరిస్తాం. అన్నింటిని వివరించుటకు ఎంతకాలం, ఎన్ని 'క్రైస్తవనాడు'లో మన లెక్కకు అందనిది. అది దేవుని కృప మాత్రమే! మనందరి ఆధ్యాత్మిక మేలుల కోసం.. బైబిలునందున్న సర్వోన్నతుని శాసనాలను అందరికినీ తేటపరచుటకు మాకు తగిన జ్ఞానం, శక్తి కొరకు ప్రార్థిస్తారు కదూ! రాబోయే సంచికల్లో మరెన్నో దేవుని మర్మాలను పరిశోధిస్తూ తెలుసుకుందాం!

## 'పర్ణశాలల పండుగ'

(1వ పేజీ తరువాయి...)

ఆరాధనంతా సువార్త సభలో జరిపించిన అపో॥ ఐజక్ ఎంతైనా అభినందనీయులు. విజయవాడ నుంచి వచ్చిన శేఖర్ ఉదయకాల ప్రసంగం చేశారు. అనంతరం ప్రేమవిందుతో ఆశీర్వచనాలతో సభను ముగించారు. అపో॥ఐజక్ ప్రతిసంవత్సరం 'పర్ణశాలల పండుగ'ను జరుపుతూ విశ్వాసులను బలపరచుటకు దాన్ని వాడుకుంటున్న విధానం అభినందించదగినదని కూడిన విశ్వాసులు చెప్పుకుంటున్నారు. ఆయన మరెన్నో సభలు ఘనంగా జరుపునట్లు వారంతా ప్రార్థిస్తుంటామని చెప్పారు. ఆయన ప్రభువు నందు మరెన్నో ఘన కార్యాలు చేయాలని క్రైస్తవనాడు ఆశిస్తోంది. మన వలన జరుగు కార్యాలు ప్రభుత్వాన్ని ప్రజలను ఆలోచింపజేసేవిగా ఉండాలని భావిస్తోంది. అపో॥ ఐజక్ అటువంటి కార్యక్రమాలు దిగ్విజయం గా మరెన్నో జరపాలని క్రైస్తవనాడు ప్రభువుని వేడుకుంటోంది.

## వైఎస్ రాబోవు కాలానికి ప్రణాళిక....

(1వ పేజీ తరువాయి...)

శ్రామికునిలా అహర్నిశలూ కృషిచేయుటకు అభినందించనివారెవరు? ఆయన పరిపాలనలో కాలం సగం పైనే గడిచింది. నెరవేర్చవలసినది కొండంత ఉంది. స్వపక్షంలోనే కొంత వ్యతిరేకత మనకు అప్పుడప్పుడు కన్పిస్తుంది. వీటన్నింటిని ఆయన సమర్థవంతంగా ఎదుర్కొనే నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ముఖ్యమంత్రికున్నాయనుట అతిశయోక్తికాదు. ప్రజలేం కోరుతున్నారో మరి ముఖ్యంగా బీదలు, మధ్యతరగతి వారి ఆలోచనలేంటో బాగుగా ఎరిగిన ముఖ్యమంత్రాయన. రాబోయే కాలానికి సంబంధించిన ప్రణాళికలన్ని ప్రజాసంక్షేమం కోసం వినియోగించుటకు ఆయన నేటి నుండే ప్రణాళికాబద్ధంగా సిద్ధమైనట్లు కనబడుతుంది, సిద్ధపడాలి కూడా. అపుడే మరో ఐదేళ్ల పాటు కాంగ్రెస్‌కు మనుగడ. కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ఆయనను మరెంతో ఆలోచింపజేసే ఉంటాయి. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. మునుపు ప్రతిపక్షనాయకునిగా దీర్ఘకాలం వున్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు అపూర్వ వైభవం కల్పించుటకు దక్కిన ఇప్పటి ముఖ్యమంత్రి పదవిని ఆయన సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుంటారనుట కాంగ్రెస్ వాదుల్లో వున్న ప్రగాఢ నమ్మకం. అదే కార్యకర్తల్లో ఆయనపై వున్న అపూర్వ విశ్వాసం. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ వారి ప్రభుత్వమే కాబట్టి ఇప్పటినుండే ఆయన మరెంతో జాగరూకతతో రాజ్యపాలన గావించాలని ప్రజలలోనూ, కార్యకర్తలలోనూ అధికశాతం వారి అభిప్రాయం. ప్రతిపక్షనాయకులు వేయు ప్రశ్నలను, చేసే సవాళ్లను ఇకపై ఎంత ధీటుగా ఎదుర్కొంటారో చూడాలి. ముందు ముందు రాష్ట్రానికి అవసరమైన మౌలికా సదుపాయాలను కూర్చుటకును, ప్రజలలో సదభిప్రాయం పొందుటకును ఇకపై వున్న సమయం తక్కువే! ఇకపై చేయవలసింది ఎంతో ఉందని బాగుగా ఎరిగిన ముఖ్యమంత్రాయన. రాష్ట్రం ఆర్థిక పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ పరిపాలన సాగించు దీక్షాదక్షత గల ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రసిద్ధులని కాంగ్రెస్‌వాదుల అభిప్రాయం. రాబోయే కాలానికి ఆయన చేసే ప్రణాళికలేంటో వేచి చూడాల్సిందే! అనేక కుంభకోణాలు బయటపడుతున్న నేటి క్లిష్ట పరిస్థితుల్లో ఆయనెలా నెగ్గుకొస్తారో... ఎంతవరకు కాంగ్రెస్ పునాదులు బలపరుస్తారో కాలమే చెప్పాలి. అది ఆయన అప్పుడప్పుడు వాడే 'ఆల్ మైటీ గాడ్'కే ఎరుక!

శుభవార్త

పదిమందిని చందాదారులుగా చేర్పించండి. ఒక సంవత్సరం పాటు 'క్రైస్తవనాడు'ను ఉచితంగా పొందండి.

ఎడిటర్‌ను సంప్రదించండి

ఉచితం!

'ప్రభువునందు నిద్రించిరి'

క్లుప్తంగా వ్రాసిపంపిన మరణవార్తల ప్రచురణ

ఉచితం... చందాదారులకు మాత్రమే

ఉచిత బైబిల్ పుస్తకాలు

బైబిలుకు సంబంధించిన పుస్తకాలు, క్రైస్తవ సాహిత్య పుస్తకాలు ఉచితంగా పంపిణీచేయబడును

డోర్ నెం. 58-11-18, సంజీవయ్యనగర్, రాజమండ్రి,

ఫోన్ : 08383-2463541, సెల్: 9346952065

సర్వ సత్య మహాసభలు

ముఖ్య ప్రసంగీకులు :

అపో॥ అద్దంకి రంజిత్ ఓఫీర్

స్థలం : సిబిఎం కాంపౌండ్, నర్సీపట్నం, చింతపల్లిరోడ్

తేదీలు : 2007 ఏప్రిల్ 24,25,26

కన్వీనర్ : దైవసేవకురాలు రోజా; సెల్ : 9391682974

వివరాలకు : ఎలిషా, సెల్ : 9391185124

వశిష్ట

యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల

కన్వర్టెడ్ క్రిస్టియన్స్

సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర, రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16

ఫోన్ : 9392608090, 9247827225

0891-6523090

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| 1-9-286/2, | 2-5-305/1, 10 బి లేన్, |
| బస్టాప్ దగ్గర, | నక్కలగుట్ట, హనుమకొండ, |
| రామనగర్ గుండు, | వరంగల్-506001, |
| హైదరాబాద్-500044 | ఫోన్ : 0870-3209080 |
| ఫోన్ : 040-27074090, | 9394608090, |
| 9393608090, 9247802007 | 93463 57360 |



హెడ్ ఆఫీస్ : హైదరాబాద్,

బ్రాంచి : వరంగల్, ఫోన్ : 9394608090

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 12 ఫిబ్రవరి 01-15, 2007

☆ ☆ ☆

తండ్రీ నాయందు నీవును నీ యందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమై యుండవలెనని వారి కొరకు ప్రార్థించుచున్నాను (యోహాను 17:21).

## ఏకం కావాలి... ఏకం చేయాలి

ప్రియమైన దేవునివారలారా!

ఈ మధ్యకాలంలో అనేక చోట్ల సభలందును, కూటములందును ఆటంకాలు ఏర్పడుటను మనం చూస్తున్నాం. మరనేక చోట్ల క్రైస్తవుల మధ్యను ఒకరి సిద్ధాంతాలపై ఒకరికి గల భిన్నాభిప్రాయాల వల్ల వాదోపవాదాలు జరుగుచున్నట్లు తెలుస్తున్నాయి. ఇకపై ఆలాగు జరగకుండునట్లు మనమంతా ఏకం కావాలి. మనందరను అలా ఏకం చేయగల సత్తా నడిపించువారికుంటుందని తలిస్తే అది మన భ్రమే! ఎందుకంటే మన నాయకులకు ఒకరంటే ఒకరికి పడదు. ఇది మనందరికీ తెలిసిన సంగతే! మరి మనల్ని ఏకం చేయగలిగిన సత్తా ఎవరికి ఉంది? అని మనం ఆలోచిస్తే దేవుని దివ్యజ్ఞాన గ్రంథమని మనం తలచే బైబిలు (యేసుక్రీస్తు)కు మాత్రమే ఆ సత్తా ఉందని తెలియనిదెవ్వరికి? ఆలోచించండి! ఇప్పటి నుండైనా బైబిలును ధ్యానం చేస్తూ చదువువారిగా మనముండాలి. అలాగు బైబిలును చదువువారే దుర్బోధకుల భరతం పట్టగలరు. సంఘాలలో వారి నోళ్లు మూయించగలరు. సంఘాన్ని ఏకం చేయు శక్తి వారికి బైబిలిస్తుంది. **బైబిలుకు ఎదురొచ్చి ఎవరూ నిల్వలేరు. ప్రతి సంఘాలలో బైబిలును ధ్యానించి చదువు వారు మరెక్కువ కావాలనే మా అభిలాష. బ్రతకడానికి, ఆస్తులు కూర్చుకోడానికి బైబిలునందున్న వచనాలను వాడుకున్నవారిని నిలబెట్టి ప్రశ్నించండి. బ్రతకడానికి బైబిలు కాదని, నిత్యజీవమిచ్చుటకు అనగా దేవుని చెంతకు మనల్ని చేర్చుటకు బైబిలని ఎలుగెత్తి చాటండి.** బైబిలుకు అంతటి శ్రేష్టత్వం ఆపాదించువారే దేవుని కృపకు పాత్రులు. వారే ఆ కృపతో అందరిని ఏకం చేయు శక్తిని పొందుకుంటారు. మరెందరినో ఏకం చేయుటకు తమ బ్రతుకు కాలమంతా కృషిచేస్తారు. వారు నోరు విప్పితే బైబిలే మాట్లాడతారు. వారి నోటి వెంట బ్రతుకు బండిని లాగే మాటలు రానేరవు. దేవుని కృప పొందినవారు అన్ని ప్రాంతాలలోనూ దేవుని గూర్చి మాత్రమే మాట్లాడుచు తమ తోటివారికి మేలు కలిగిస్తారు. **కొండలలోనూ, తుప్పలలోనూ ప్రార్థనలంటూ దేవుని సమయాన్ని వృధాగా వ్యర్థం చేయరు. బైబిలునందు నిత్యజీవమిచ్చు లేఖనాలలో కనబడని దేవుడు వీరికి కొండలందు, తువ్పలందు దర్శనాలిస్తాడా?** బైబిలును ప్రేమించువారికి వీరి వింత చేష్టలు, అమాయకత్వమా లేక బ్రతకనేర్చినతనమా? అనిపించకమానదు. బైబిలే మనల్ని ఏకం చేయగలదు. బైబిలుకు భిన్నంగా ఉండకండి, ఉంటే మనకు శ్రమ.

ప్రభువైన యేసుక్రీస్తు మన కొరకు దేవునికి చేసిన ఆ ప్రార్థన నెరవేర్చుటకు మన బ్రతుకు కాలమంతా వినియోగిద్దాం. అదే మన రక్షణకు కారణమని గుర్తిద్దాం. ఆ రక్షణ కడవరకు నిలబెట్టుకుందాం. వాక్యం ప్రకటించి ప్రభువు మన కోసం చేసిన ప్రార్థనను నిలబెట్టుకుందాం.

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**

వై.కె.

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**


## గర్భస్థ శిశువు ఆనందిస్తుందా?

### బైబిల్ × సైన్స్

ప్రియులారా! శిశువు గర్భంలో ఉన్నప్పుడు గెంతులు వేస్తుందని బైబిలు చెప్పిన మాట సుమారు క్రీ॥పూ॥ నాటిది. గర్భంలో ఉన్న శిశువు ఊకొట్టడం, మాట్లాడడం చేయలేదు. బైబిలైతే శిశువు గెంతులు వేస్తుందని చెప్పింది. ఇది ఎంతవరకు



నిజమని నమ్మవచ్చు అనేది నేటి ఆధునిక విజ్ఞాన యుగంలో సుళువుగా పరీక్షించవచ్చును. బైబిలునందున్నది దేవుని జ్ఞానమని, మానవులకు జ్ఞానం వివేచనలు పెరుగుతున్నకొలది బైబిలు కూడా అదే విధంగా అర్ధమవుతుందని ఇప్పటి దినాలలో మనం పరీక్షిస్తే సుళువుగా తెలుస్తుంది. బైబిలునందు వ్రాయబడినవి అప్పటి దినాలలో మానవ మెదడులలో పుట్టిన ఊహలుకావని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది (పేతురు 1:20,21) అందును బట్టి వ్రాయబడియున్న లేఖనాలు ఎప్పటికప్పుడు మానవులకున్నంతజ్ఞానం వరకు అర్ధం చేసుకోగలరని గ్రహించాలి. **పూర్వీకులు అర్ధం చేసుకోజాలని అనేక సంగతులు అప్పటికే బైబిలునందు వ్రాయబడివున్నాయి. మానవజ్ఞానం పెరిగేకొలది అవి అర్ధం అవుతూ వస్తున్నాయి.** అందువలన మనకు అర్ధం కాలేని జ్ఞాన సంగతులు ఏదో ఒకవిధంగా ఊహిస్తూ బోధింపరాదు. అవి మన తరువాత తరం వారికి అర్ధమగునేమో అని ఆలోచించాలి. ఇప్పటి దినాలలో మనకున్నంత శాటిలైట్ టెక్నాలజీ అప్పటి వారికి లేదు. రవాణా వ్యవస్థకూడా మనంతగా మన ముందుతరం వారికే తెలియదు. మరిమన పూర్వీకుల పరిస్థితి ఏమిటి? వారికున్న పరిజ్ఞానంతో గర్భంలోనున్న బిడ్డను చూడలేరు. నేటి ఆధునిక సైన్సు గర్భంలో బిడ్డ కవళికలను చక్కగా లోకానికి చూపించు స్థాయికి ఎదిగింది. మనం చూస్తున్నాం, నమ్ముతున్నాంకూడా.



ప్రచురించబడిన చిత్రాలు చూస్తుంటే మనకు ఆశ్చర్యం కలిగి బైబిలునందున్న దేవుని వాక్యం ఎంతటి ఘనమైనదో తెలుస్తుంది. తన గ్రంథం ద్వారా మనందరను నడిపిస్తున్న దేవునికి మనపై ఎంతప్రేమ! అది వర్ణింప శక్యం కానిది. ఎంత చెప్పినను తక్కువే సుమా!

శిశువు గర్భంలో కదులుతుందని తల్లులకు తెలుస్తుంది కాబట్టి ఆనాడు బైబిలును వ్రాసినవారు కదులుటను గంతులు వేయుట అని వ్రాసుంటారు అని అనుకోవచ్చును. అదియు నిజమే కావచ్చు కాని ఇక్కడే బైబిలు



నందు ఇంకొక అద్భుత మర్మమైన పదం "ఆనందముతో" అని వ్రాయబడింది. ఇప్పుడు ఆలోచించండి కదులుట ఆనందంతోనా, బాధతోనా అని ఆనాటి దినాలలో ఎలా వ్రాసుంటారు! మానవులకప్పటికి ఇప్పుడున్నంత టెక్నాలజీ లేదుగా. దేవునికి మరుగైనది ఏదియు లేదు గాబట్టి "ఆయన వ్రాయించారు". మానవుల ఊహాగ్రంధాలు శిశువుల ఆనందాలను విశదీకరించలేవు. గర్భస్థ శిశువులకు 'ఆనందాలుంటాయని' చెప్పిన దేవునిమాట బైబిలునందెప్పటిది ఆలోచించండి. ఇది మానవ ఊహలకు అందనిది. శిశువులు కదలుట గర్భవతులు గ్రహించగలరు కాని వారు ఆనందిస్తున్నారా, బాధపడుతున్నారా? ఆశ్చర్యపోతున్నారా? చెప్పలేరు. మానవులకు ఇటువంటి పరిశోధనలకు సంబంధించుజ్ఞానం ఇవ్వబడుతుందంటే కారణం దేవుడు తన లేఖనాలను బలపరచుకొనుటకే అని క్రైస్తవులు సుళువుగా గ్రహించాలి. **ఆహా దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము** (రోమా 11:33) అనువాక్యం మనం ఎల్లప్పుడు గుర్తుంచుకొని ఆయనయందు భయభక్తులు కలిగి ఉండాలి.

ప్రియులారా గర్భస్థ శిశువులలో ఆనందాలుంటాయని దేవుడు వ్రాయించిన మాట ఎంతో గొప్పదని గ్రహించుంటారు.



దేవుడే మనలను గర్భంలో రూపిస్తున్నాడు గాన అటువంటి మానవులకతీతమైన సంగతులు ఆయన మాత్రమే చెప్పగలరు. అవి పరిశోధించుటకు దేవుని ఆశీర్వచనాలు పొందుటకు మనం ఇప్పటినుండే పూనుకోవాలి. దేవుడలా వ్రాయించారంటే కారణం.... ***నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి నీకు సహాయము చేయువాడైన యెహోవా...***(యెష 44:2) బైబిలు ఔనత్యం లోకానికి చాటుటకు భయభక్తులతో బైబిలు చదువుదాం.




# KSM


MARRIAGE BUREAU



TRAVELS (Abroad Services)



MARINE ACADEMY



D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**


**మీ మాట- మా మాట**

పాఠకులపేజీ
మీ ఉత్తరాలకై
వేచి వున్నాం.

మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.

'క్రైస్తవనాడు' కొరకు
ప్రార్థించండి!
చందాదారులై
ప్రోత్సహించండి !!
ప్రకటనలిచ్చి సహకరించండి!

# వ్యభిచారం వ్యక్తిగతమా?

**సైమన్ డేనీ**

**వ్య**భిచారం వ్యక్తిగతమా... కాదని దేవుని వాక్యం చెప్తుంది. వ్యభిచారం అనేది ఒక వ్యక్తి మరో వ్యక్తితో చేస్తారు. గనుక అది వ్యక్తిగతం కాదు. ఈ కార్యం చేసే ప్రతీ ఆడదాని వెనుక, మగాడి వెనుక భార్య, భర్త, బిడ్డలు తల్లి, తండ్రి, అత్త మామలు, అక్కచెల్లెండ్రు, అన్నదమ్ములు, ఇతర బంధువులు, స్నేహితులు, పాస్టర్, సంఘం, ఆఫీసు మొదలైనవారుంటారు. వీరు చేసే వ్యభిచారం వల్ల వారెవ్వరూ నష్టపోరని, వారికేం సంబంధంలేదని చెప్పగలరా? నీవు వ్యభిచారం చేస్తుంటే వీరి వెనుకనున్నవారు శారీరకంగా, మానసికంగా, సాంఘికపరంగా, అన్నిటికంటే ముఖ్యంగా ఆత్మీయంగా చాలా నష్టపోతూ వుంటారు. వీరు బ్రహ్మచారులైన మాత్రాన వ్యభిచారం వీరి హక్కు అనుకోవడం కంటే వారి బుద్ధిహీనత మరొకటి వుండదు.

వ్యభిచారంలో రెండు రకాలు. 1. శరీరసంబంధమైనది-అంటే స్వంత భార్య, భర్త కాకుండా, అసలైన భార్య,భర్త కాకుండా వేరొకరితో శరీర సంబంధం పెట్టుకుంటే 2. ఆత్మీయ సంబంధమైనది- దేవున్ని వదిలి మరి దేన్ని పూజించినా అది ఆత్మీయ వ్యభిచారం అవుతుంది. ఇది దేవుడు చెప్పిన నిర్ధిష్టమైన అర్ధం-డెఫినిషన్

శరీర వ్యభిచారంలో అనేక రకాలుంటాయి-పెళ్ళి అయినవారు వేరే వారితో, పెళ్ళికానివారు, మగ-మగ, ఆడా-ఆడా, మనుషులు, పశువులు, వయస్సున్నవారు చిన్నపిల్లలతో మొదలగునవి. రక్త సంబంధులు, అతి దగ్గరబంధువులతో, వావి వరుస తప్పిన, మానభంగం చేసినా యివన్నీ దేవునికి వ్యతిరేక కార్యాలని, దేవునికి అసహ్యాన్ని పుట్టించేవని ఆయన తన గ్రంథంలో ముందుగా వ్రాసి ఉంచాడు. ఇది మానవాళికి మొదటి నుండి పెట్టిన హెచ్చరిక. మనుషులు చేసిన చట్టం ఏమైనా చెప్పవచ్చు, మార్చుకోవచ్చు. వయసు వచ్చిన యిద్దరు, వారి యిష్ట ప్రకారం ఏమైనా చేసుకోవచ్చు.... మొదలగునవి దేవుడు బైబిలునందు చెప్పినవి కాదు.

ఒక వ్యక్తికి పెళ్ళి అయినంత మాత్రాన, ఆ యింటిలో వున్నవారందరి శరీరాలపై అధికారం వుంటుందనుకోవడం పెద్ద మూర్ఖత్వమే అవుతుంది. మరదళ్ళు, మరుదులు, వదినలు, బావలు మరిముఖ్యంగా వీరి యిష్టం వచ్చినట్లు-"ఇది నా శరీరం, నా యిష్టం" అని అనుకునే హక్కు కూడా ఎవరికీ లేదు. మనది అనుకున్నదేదీ మనది కాదు. మన శరీరంలో వున్న ఆత్మ కూడా మనది కాదు. ఆ శరీరంలో వున్న అన్ని అవయవాలు మన స్వంతం కాదు. ఈ నిజం తెలుసుకోకుండా మన యిష్టం అనుకుని జీవిస్తే, జీవితంలో ఘోర పరాజయం పొందుతాము. ఇది గ్యారంటీ! 'మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి'' మీ దేహము (శరీరము) దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో వున్న దేవునికి పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తుకాదు'' ఇవి బైబిలు చెప్పిన మాటలు.

లక్షలాది కుటుంబాలు విచ్ఛిన్నమైపోడానికి పైన చెప్పిన వివిధ రకాల వ్యభిచారమే కారణం. ఇది మహా ఘోరమైన రోగం. తర తరాలుగా మనం పెంచి పెద్దచేసిన విషసర్పం. పురాతన వ్యాపారం అని గొప్పగా చెప్పుకునే ఈ దుష్ట సంప్రదాయం. స్వంత జీవితా లలో, కుటుంబాలలో, సంస్థలలో, ఆఫీసుల్లో, వ్యాపారాల్లో, వ్యభిచారం ఒక భాగమైందని అనేకుల అభిప్రాయం.

దేవుడుంటాడనుకున్న స్థలాల్లో, విద్యాలయాల్లో - ఎక్కడ కాదు? ఎక్కడ లేదు. పాకెట్ మనీ కోసం, ఉద్యోగం కోసం, కుటుంబ, వ్యక్తిగత అవసరాలకు, ప్రమోషన్ కోసం, అప్పుకోసం, సీటు కోసం వ్యభిచారమనేది ఖర్చులేని ఆయు ధంగా పనిచేస్తుందనేది నిత్యం మనం వింటుంటాం. దీనివల్ల అనేకులు నష్టాలు అనుభవిస్తున్నారని కూడా వింటుంటాం. వాటిని గమనించుకునే స్థితిలో లేకపోతే జీవితం నాశనం అవుతుంది. అయినా మార్పు లేనివారెం దరో వున్నారని, అందువలన వ్యభిచారం విచ్చలవిడిగా జరుగుతుందనే అభిప్రాయం ప్రజల్లో బహుళ ప్రాచుర్యంలో ఉంది. (సశేషం)

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజరస్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫెన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు


**క్రైస్తవనాడు** నుండి మరో మణిహారం....
విశ్వవ్యాప్త వార్తా సమాహారం....
ఆధ్యాత్మిక, సామాజిక, విజ్ఞాన, రాజకీయ, క్రీడా....
మరెన్నో సంగతులు....
అన్నింటికీ ఒకటే వేదిక!
ప్రసిద్ధిచెందిన బోధకులచే ఆధ్యాత్మిక వివరణలు... మీరూ పంపవచ్చు

* బూజు పట్టిన క్రైస్తవ సిద్ధాంతాలపై, సంఘాల పేరున ఏర్పరచుకున్న సిద్ధాంతాలపై...

* జ్ఞానులము, గొప్పవారమనుకునే తప్పుడు బోధకుల బోధనలపై బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరాలు...

క్రైస్తవుల ఆధ్యాత్మిక మేలుల కోసం... ప్రత్యేకం....
చదవండి! ఆశ్చర్యపోండి!! ప్రశ్నించండి!!!

**ఆశీర్వాదం** మాసపత్రిక

అందరకూ చేరేటట్లు ప్రార్థించండి. మీ రచనలు, అభిప్రాయాలు పంపి సహకరించండి! అడ్వర్టయిజ్‌మెంట్లతో బలపరచండి.

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో**
**పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి.**
**కాంట్రాక్టు ఆరు నెలలు/ఆ పైబడినదై ఉండాలి.**

సంప్రదించండి! బలపరచండి!!
ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:** పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ.600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

**క్లుప్త ప్రకటనలు:** పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ.300లకే ప్రచురిస్తాం.

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి**



# చాకిరేవు

- ఎడిటర్



# సంస్థల అధిపతులు, పాస్టర్లు, సువార్తికులనే వాళ్లు చేస్తున్నది సువార్తా? (1)

ప్రియులారా! నేటి దినాలలో మనం పైన చెప్పబడిన వారిననేకులను చూస్తుంటాం. వారు వారికి నచ్చినప్పుడు లేచి, నచ్చినప్పుడు విశ్వాసుల ఇంటింటా తిరుగుతూ, నచ్చినపుడు పడుకునే అర్హత గలవారిగా కనబడతారు. మనం వారినెపుడయినా ఎక్కడికెళ్లారు ఈ మధ్య మీరు కనబడుట లేదని ప్రశ్నించామా... వారు వెంటనే తడుముకోకుండా సువార్తకెళ్లాం అని చెప్తారు.

అలాగే ప్రొద్దున లేచిన తరువాత వారికిష్టమైనపుడు బయలుదేరి "వారికిష్టమైన" చోట్లకు తిరుగుతుంటారు.

వారికి మనబోటివారు ఎవరైనా ఎదురై బ్రదర్ ఇలా వస్తున్నారు ఎక్కడ నుండి అని అడిగితే తక్కువ వారిచ్చే సమాధానం కూడా సువార్తకెళ్లామనే. అలాగైతే మంచిదే కానీ వారు చేస్తున్నది సువార్తేనా అనేదే అసలు విషయం.

అటువంటి వారిలో అధికశాతం దర్శించేది ప్రముఖులుగా పేరుబడిన క్రైస్తవుల ఇళ్లనే! బీదల వద్దకు వెళ్లువారు తక్కువని మనలో అనేకులకు తెలిసిన విషయమే. ఇందులో కూడా ప్రాముఖ్యమైన విషయం దాగుంది. వీరు ఇంకొకరి ఆధ్వర్యంలో విశ్వాసుల యొద్దకు, వారు వీరి ఆధ్వర్యంలో నడిపింబడు విశ్వాసుల యొద్దకు వెళ్లి మా సంఘానికి ఒకసారి రండి, వినండి అని చెప్పుట మనలో అనేకులకు తెలిసిన విషయమే! ఇందువలననే వారి మధ్య విబేధాలు వచ్చి ఒకరంటే ఒకరికి పడని స్థితికి దిగజారిపోతున్నారు. అలా విశ్వాసుల యొద్దకు వెళ్లి పిలుచుట ఎంతవరకు సమంజసం? విశ్వాసులకు ఇష్టపడితే, వీరి చక్కని బోధ, నడిపింపు గూర్చి తెలిస్తే వారే వస్తారు. పిలువనక్కరలేదు. ఇంతగా సంఘ, సంస్థల కాపరులు ప్రయాసపడుటెందుకని ఆలోచిస్తే కేవలం బ్రతుకు తెరువుకు మాత్రమే అని స్పష్టం కానిదెవరికి? వీరు, వీరి కుటుంబాలు హాయిగా ఏ పనీచేయకుండా బ్రతుకుటకేనా వీరు క్రీస్తును బోధించునది. క్రీస్తును ఎందుకు బోధించాలో తెలియని కనీస జ్ఞానం లేనివారుగా అనేకులున్నారు. అటువంటి వారిలో అధికశాతం సంఘాలలో వున్న పెద్దలను (ధనవంతులను) ఆకర్షించుకొనుటకు, వారి కుటుంబాలను సంఘంలో నుండి బయటకెళ్లకుండా కాపాడుటలోనూ నిమగ్నమైయుందురు. సంఘంలో గల పెద్దలను కాపాడుకొనుటకే అధికసమయం కేటాయిస్తూ, ఇతరుల సంఘాలలో గల పెద్దలను తమ వైపునకు ఆకర్షించుకొనుటకు తెగ ప్రయాసపడుట చూస్తున్నాం. వారి మనస్సు, ఆలోచన, హృదయం ఎల్లప్పుడు వాటిని గూర్చే ఆలోచిస్తే ఇక క్రీస్తుకు వారిలో చోటెక్కడ? వారి ఆలోచన ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునేవరకూ ధనవంతులైన క్రైస్తవుల ఇంటి చుట్టూ తిరిగితే వీరికి సువార్త చేయుటకు సమయమెక్కడ? సంఘాభివృద్ధి జరుగుటెట్లు? జరగదు. అందు కారణంగా అనేక చర్చిలలో విశ్వాసులు బహు తక్కువ. చర్చిలేమో ఘనం, విశ్వాసుల సంఖ్య హీనం అన్న చందాన అనేక చర్చిలు విలసిల్లుచున్నాయి. కొన్ని చర్చిలేమో గబ్బిలాలకు నిలయాలుగా మారుతున్నాయి. కాపరులలో అనేకులు చర్చిలు కట్టబడిన తరువాత సోమరులైపోతున్నారని విశ్వాసులనేక చోట్ల విన్నవిస్తున్నారు. వీరిని పరిశీలించి చూస్తే విశ్వాసుల మాటలు నూటికి నురుపాళ్లు నిజమనిపిస్తుంటాయి. ఇటువంటి వారి విపరీత పోకడల వలననే కదా క్రీస్తు సువార్త వెనుకబడిపోతుంది. బైబిలు చదువుటకే సమయం లేని, సక్రమంగా చదవలేని వారే నేడు బోధకులుగా బయలుదేరుతున్నారు. కొందరైతే మొదటంతా క్రీస్తు కొరకు పాటుపడి, సంఘాభివృద్ధి చేసుకుని జీవిస్తారు. వీరే తరువాత కాలంలో ఎవరో ఒకరి ద్వారా సహాయం పొంది, ఆర్థికంగా బలపడి బైబిలు సక్రమంగా అక్షరదోషం లేకుండా చదువుట గానీ, ప్రార్థన చేయుట గానీ మరచి పోయేటంత సోమరులైపోతున్నారు. చర్చి కట్టుకున్నాం, తిరుగుటకు వాహనం సంపాదించుకున్నాం, పిల్లల చదువుకు లోటులేకుండా ఏర్పాటు చేసుకున్నాం. ఇక చాలు ఈ జీవితానికి అనుకునే వారనేకులున్నారు. పై సదుపాయాలు లేనివారు ఆలాంటివారిని చూసి, ఆ సదుపాయాలు ఎలాగైనా పొందాలని తెగ ఆరాటపడుతూ జీవనపోరాటం సాగించుట మనకు తెలిసిన సంగతే. వారి పోరాట మంతా బ్రతుకుటకై ఆరాటం మాత్రమే! అడిగితే మేము క్రీస్తు కొరకు మాత్రం బ్రతుకుఉన్నాం అని ఒక అందమైన అబద్ధం సులువుగా చెప్తారని వారి విశ్వాసులే చెప్తుంటారు. ఇలా ఎన్నాళ్ళు బ్రతుకుబండి లాగిస్తారు. ఇంకెన్నాళ్లు విశ్వాసులను నమ్మిస్తారు. జీవము గల దేవుని యెదుట వున్నామని గ్రహించాలి. ఆయన మన ప్రవర్తనలను బట్టి ఇహమందు శిక్షించి, మరణం తరువాత నరకానికి పంపివేయునని భయం ఏ కోశానా లేకపోతే ఎలా? మన బోధనలను బట్టి అనేకులు క్రీస్తును తెలుసుకోవాలని, తెలుసుకుని క్రీస్తు మార్గాన్ని అనుసరించాలనే భయభక్తులు కలిగి వుండాలని వారు ఇప్పటికైనా గుర్తెరగాలి. బైబిలు సక్రమంగా చదవాలి. తెలియనివి విజ్ఞులను అడిగి తెలుసుకోవాలి. సగం సగం చదివి బోధిస్తే అనేక అలజడులకు కారణం మనమే అవుతామని గుర్తెరగాలి. లోకంలో ఎందరో చదువులేని వారు కూడా క్రైస్తవులు ఆనువత్రులకు వెళ్లుట చూచి, మీరు ఆనువత్రులకు వెళ్ళరట కదా అని ప్రశ్నిస్తున్నారు. దానికి మన యొద్ద జవాబుందా? లేదు. ఎందుకంటే మిడిమిడి జ్ఞానంతో కొందరు బైబిలునందున్న లేఖనాలను అపార్థంగా బోధించుటయే కారణం. ఇటువంటివెన్నో సంఘాలలో గలిబిలి చేస్తున్నాయి. వాటిని నివారించాలంటే బైబిలును క్షుణ్ణంగా ధ్యానించాలి. దేవుని గ్రంథాన్ని చదువునపుడు మానవోద్దేశాలు, పద్ధతులు పనికిరావు. ఎందుకంటే బైబిలు మన తాతల, తండ్రుల సొంత జ్ఞానం కాదు. దేవుని ఉద్దేశ్యాలను ఆయనకిష్టమైన పూర్వీకులచే గ్రంథస్తం చేయించారు అది మనకు బైబిలుగా ఇవ్వబడింది. అందును బట్టి బైబిలును ధ్యానించునపుడు మన జ్ఞానం, ఆలోచనలు ప్రక్కనపెట్టి, దైవాలోచన కలిగి దేవుని ఉద్ధేశ్యాలను ఎరుగుటకు ప్రార్థించి, ధ్యానించాలి. అలాగున ఎవరైతే చేస్తారో వారి బోధలు ఆమోదయోగ్యంగా, ఆరోగ్యకరంగా ఉంటాయనుటకు ఎటువంటి సందేహమక్కరలేదు. ఆలాగు చదువువారికి మాత్రమే దేవుడు అర్థమవుతాడు. తన చిత్తాన్ని నెరవేర్చుకొనుటకు వారిని వాడుకొంటాడు.

ప్రభువైన యేసుక్రీస్తు మనకు అప్పగించి చేయమన్న పని 'సువార్త ప్రకటించమని' అనేక సంస్థలకధిపతులు, కాపరులు, సువార్తికులనుకునేవారు చెప్తున్నది సువార్త చేస్తున్నామని. లేఖనానుసారంగా దైవోద్ధేశ్యంతో మనం ధ్యానిస్తే సువార్తంటే ఏమిటి? ఎవరికి సువార్త? ఎప్పుడు చెప్పాలి సువార్త? మొదలగు విషయాలు సులువుగా తెలుస్తాయి. కొంతమట్టుకు వివరిస్తున్నాం చదివి మీరును లేఖనాలను పరిశోధించండి! మా వివరణ దేవుని ఉద్ధేశ్యాలకు సరిగా ఉందని మీకనిపిస్తే మీరు మారండి. విశ్వాసులు కూడా ఈ విషయాలను గమనించండి. లేఖనానుసారంగా లేనివారిని ప్రశ్నించండి, నిలదీయండి. ప్రభువు కొరకు సరిచేయండి. మనందరి మేలుల కొరకు, మనం చెప్పు క్రీస్తు బోధనలను బట్టి అనేకులు క్రీస్తును అంగీకరించునట్లు చేయుటకే మనం పిలువబడి క్రైస్తవులుగా మార్చబడ్డాం. క్రైస్తవ జీవితానికి అర్థం, పరమార్థం ఒకటే! క్రీస్తు కొరకు జీవించుట, అనేకులను క్రీస్తును అంగీకరింపజేయుటని మరవకండి. ప్రభువు మనకటువంటి సహాయం దయచేయుటకు తోడైయున్నారు. - ఆమెన్ (అట్లవును గాక)

(ఇంకావుంది)

# తెలుసుకుందాం!

- బైబిలునందున్న పొడవైన వచనం ఎస్తేరు 8:9
- చిన్న వచనం యోహాను 11:35
- చిన్న అధ్యాయం కీర్తన 117
- పెద్ద అధ్యాయం కీర్తన 119
- మధ్య వచనం కీర్తన 118.8
- పెద్ద పుస్తకం కీర్తనలు
- చిన్న పుస్తకం యోహాను 3 పత్రిక

★ శాస్త్రాన్ని, సాంకేతికంగా జరిగే పరిణామాన్ని "చర్చిపెద్దలు" అంగీకరించనటువంటి దినాలు ఒకప్పటివి. ఎందుకంటే ఆ దినాలలో వారు బైబిలునందున్నది శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్నికన్నా గొప్పదని గ్రహించుండక పోవచ్చును. శాస్త్రాభివృద్ధి చర్చి సిద్ధాంతాలను ఎత్తిచూపుతాయని భావించి ఉండవచ్చును. నేటి దినాలలో అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో తెలుసుకున్నవి బైబిలుకు తెలియని సంగతి కాదని బైబిలునందు లేని సంగతేకాదని నిరూపించు అనేక జ్ఞానులు ఉన్నారు. ఆనాడు బైబిలుపై అంతటి పరిశోధన జరుగకపోయుండొచ్చు. బైబిలు నందున్న జ్ఞానం అర్థంకావాలంటే తప్పని సరిగా మానవులలో శాస్త్రీయ, విజ్ఞాన పరిజ్ఞానం పెరగాలి. మానవులు శాస్త్ర సాంకేతికంగా ఎంతమట్టుకు ఎదుగుతారో అంతవరకే బైబిలు పరిశోధించి అర్థం చేసుకోగలరు. బైబిలునందున్న నిగూఢ మర్మాలు అర్థం చేసుకొనుటకు మానవజ్ఞానం ఎంత ఎదిగినా దేవుని సహాయం ఉండాలి. అందువలన అప్పటి చర్చిపెద్దలు శాస్త్రీయ పరిణామాన్ని అంగీకరించి యుండకపోవచ్చు. కాని వారు బైబిలును గ్రహింపకపోవుటచే "డార్విన్" ప్రతిప్రాదించిన జీవ పరిణామ సిద్ధాంతానికి క్రీ॥శ॥ 1938లో "చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్" ఆమోదం తెలిపింది. ఇది బైబిలుకు వ్యతిరేకం, బైబిలును గ్రహించుచు బోధిస్తున్న ఇప్పటి విజ్ఞులకు బాధాకరం.

★ ఆసియాలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ అల్యూమినియం కంపెనీ "నాల్కో" (నేషనల్ అల్యూమినియం కార్పోరేషన్ లిమిటెడ్) ను క్రీ॥శ॥ 1981లో స్థాపించారు.


★ విశ్వాన్ని గూర్చి అనేక సిద్ధాంతాలను ప్రతిపాధిస్తున్న సుప్రసిద్ద భౌతికశాస్త్ర వేత్త "స్టీఫెన్ విలియం హాకింగ్" (బ్రిటన్) క్రీ॥శ॥ 1942 జన్మించారు. అంగుళమైనా కదలలేని స్థితిలో వీల్‌చెయిర్‌లో వుంటున్నారు. కారణం ఆయన మోటార్ న్యూరాన్ అనే వ్యాధితో బాధపడుతున్నారు.

★ క్రీ॥శ॥ 1863లోనే లండన్‌లో "భూగర్భరైల్వే" ప్రారంభమైంది.

★ "లయన్స్‌క్లబ్" స్థాపించిన "మెల్విన్‌జోన్స్" (అమెరికా) క్రీ॥శ॥ 1879 జనవరి 13న జన్మించారు. ఆయన తన మిత్రులతో కలసి క్రీ॥శ॥ 1917న స్థాపించిన లయన్‌క్లబ్ 160 దేశాలలో 40వేల శాఖలతో విస్తరించి సేవలందిస్తుంది.

నిత్యజీవమిచ్చు బైబిలు నేర్చుకుందాం! నేర్పుదాం! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

# బైబిల్ ప్రాముఖ్యత




**జ్ఞానుల నాలుక మనోహర మైన జ్ఞానాంశములు పలుకును.** సామెతలు 15:2

బైబిలు దేవుని గ్రంథమని, అందు గల లేఖనాల పరమార్ధం మానవులంద˘రును ఎరిగి తనను తెలిసికొందురని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. దేవుని ఉద్దేశాలను సం పూర్ణంగా ఎరుగుటకు దానిని దివారాత్రులు ధ్యానింప బద్ధులై యున్నాము. దేవుని ఉద్దేశాలను ఎరుగుట ఎలా? అలా బైబిలును పరిశోధిస్తే....

**కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చు ను. యెష 28:13**

దేవుడు తను చెప్ప దలచుకొన్నది ఒకేచోట చెప్పరని, కొంత ఒకచోట, మరికొంత ఇంకొక చోట ఉంటుందని, వాటిని వెతికి చదివి గ్రహించి ఒక వరుసక్రమములో చదువున ప్పుడే ఆయన ఉద్దేశ్యములు మనకు అవగాహనమగును. మన ఉద్దేశాలను అందులో జొప్పించరాదు. అది మనకు శ్రమ.

**ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశ్యములు వ్యర్ధమ గును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్న యెడల ఉద్దే శములు దృఢపడును. సామి 15:22.**

పై లేఖన భాగం మనం గ్రహిస్తే ఆలోచన చెప్పువారు లేకపోతే ఉద్దేశాలు అవి మానవులవైనా, దేవునివైనను వ్యర్ధమగునని తెలుస్తుంది. **మనం దేవుని గూర్చి ఆలోచించున ప్పుడు, దైవాలోచన కలిగి సత్యవాక్య మును సరిగా విభజించువానిగా ఉండవలెను.** లేనియెడల దేవుని వాక్యము కలిపి చెరుపబడి కుటుంబములకు కుటుంబములే నరక పాత్రులగుటకు అవకాశ మెక్కువ.

బైబిలును విపులంగా తెలియజేస్తున్నందున అభినందిస్తున్న వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు.

6

## ఆదికాండము

*దేవుడు - పగటిని రాత్రిని వేరు పరచునట్లు ఆకాశ విశాలమందు జ్యోతులు కలుగుగాకనియు, అవి సూచనలను, కాలములను, దిన సంవత్సరములను సూచించుటకై యుండుగాకనియు, భూమి మీద వెలు గిచ్చుటకు అవి ఆకాశ విశాలమందు జ్యోతులైయుండు గాకనియు పలికెను; ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను, అనగా పగటిని ఏలుటకు పెద్దజ్యోతిని, రాత్రిని ఏలుటకు చిన్నజ్యోతిని నక్షత్రములను చేసెను. పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరుపరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటినుంచెను* (ఆది 1:14-18)

పై దేవుని వాక్యం ఆసాంతం మనం ధ్యానిస్తే బైబిలెంత ఉన్నత మైనదో అనిపించకమానదు. పగటిని రాత్రిని వేరుపరచాలంటే సూర్యుడొక చోట, చంద్రుడొకచోట ఉండాలి. భూమి తన చుట్టూ తాను తిరగాలి. సూర్యచంద్ర నక్షత్రాలకు నిర్ధిష్టమైన చోట్లుండాలి.

భూమి సూర్యుని చుట్టూ తిరగాలి. ఈ విషయం మనం శాస్త్రీయంగా ఈ శతాబ్దంలోనే తెలుసుకున్నాం. అంతరిక్ష రహస్యాలను కనుగొనుటకు అనేక పరికరాలు ఆవిష్కరించబడుట వలన ఇది సాధ్యమైందని మనకు తెలుసు. బైబిలు కలిగిన మనమైతే అందున్న లేఖనాలను ధ్యానించి గ్రహించుట ద్వారా సులువుగా తెలుసుకుంటున్నాం. మొదట కలుగుగాకని వ్రాయబడింది వాక్యంలో కొంచెం ముందుకు వెళ్తే పెద్ద జ్యోతిని, చిన్న జ్యోతిని చేసెను అని వుంది. అంటే దేవుడు ముందుగా అవి ఉండాలని, వాటి వలన సూచనలు, కాలములు దిన సంవత్సరాలు తన పిల్లలైన మనమందరము లెక్కించుకోవాలని సంకల్పించినట్లు కలుగుగాక అని వ్రాయబడుట వలన తెలుస్తుంది. అలాగున ఉద్ధేశించిన దేవుడే వాటిని చేసినట్లును, ఆయా స్థానాలలో వాటి నుంచినట్లును వ్రాయబడిన లేఖనాల వలన తెలుసుకోవాలి. అలాగు చేసిన దేవుడు ఆకాశ విశాలమందు అనగా శూన్యము నందు వాటి నుంచెనని యును తెలుసుకున్నాము. అందును బట్టి భవిష్యత్తులో మానవులకవసరమైన విధంగా ఉండునట్లు దేవుడు వాటిని చేసి, వాటికి ఒక క్రమం ఏర్పరచినట్లును మనం గ్రహించుకోవాలి. శాస్త్రజ్ఞులైతేనేమి, విద్యావేత్తలైతేనేమి ఎవరైననూ ఒక వస్తువు ఏదైనా తయారుచేయువారు లేకుండా తయారవవని చెప్తారు. దేవునిచే నిర్మించబడిన సూర్య, చంద్ర, నక్షత్ర సముదాయాలు ఒక ఖచ్చితమైన కక్ష్యలో పరిభ్రమించుట వలన మానవలోకానికెంతో మేలు కలుగుతుంది. వాటిని అంత ఖచ్చితంగా నడుపు దేవుని శక్తిని అంచనా వేయుటకు మానవులేపాటి వారు? విశ్వం ఏర్పడిన తొలినాటి నుండి ఈనాటి వరకు అవన్నియు తమ కక్ష్యను అతిక్రమించుట జరగలేదు. అలా జరిగితే భూమిపై ఏ జీవీ జీవించియుండనేరదు. దేవుడు వాటన్నింటికి ఒక క్రమం ఏర్పరచినట్లు బైబిలునందు అనేక వచనాలు మనకు కనబడతాయి. కొన్నింటిని ధ్యానిస్తూ ముందుకు సాగుదాం. ఎందుకంటే నేటి దినాలలో అనేకులు వాటిని చేసిన దేవునిని విడిచిపెట్టి వాటికి నమస్కారము చేయువారిగా ఉంటున్నారు. వాటి విషయమై బైబిలిచ్చు చక్కని వివరణ

*నీ చేతిపనియైన ఆకాశములను, నీవు కలుగజేసిన చంద్ర నక్షత్రములను నేను చూడగా నీవు వాని జ్ఞాపకము చేసుకొనుటకు మనుష్యుడు ఏపాటివాడు* (కీర్త 8:3)

నిజమే కదా ప్రియులారా! వాటి నిర్మాణం, ఆకారం, పరిమాణం ఎంత పెద్దవో మనకు తెలియంది కాదు. అంతటి గొప్ప నిర్మాణాలను దేవుడు ఎందుకు మనకోసం చేశాడంటారు? ఆలోచించండి! మనం ఆయన పిల్లలం కాబట్టి. అందువలన ఆయన దృష్టిలో వాటికంటే మనమే ఘనులం. మన కోసం అవి గాని, వాటి కోసం మనం కాదు. మనం దేవునికి ప్రతిరూపాలం, స్వరూపాలం. అందుకే ఆయనకు మనపై అంత ప్రేమ. వాటిని ఆయన మనకు పంచిపెట్టారని తన గ్రంథంలో ఆయనే వ్రాయించారు. ఆ వాక్యం కూడా చూడండి.

*ఆకాశము వైపు కన్నులెత్తి సూర్య చంద్ర నక్షత్రములైన ఆకాశ సైన్యమును చూచి మరులు కొల్పబడి, నీ దేవుడైన యెహోవా సర్వాకాశము క్రిందనున్న సమస్త ప్రజల కొరకు పంచిపెట్టిన వాటికి నమస్కరించి, వాటిని పూజింపకుండునట్లును మీరు బహుజాగ్రత్తపడుడి* (ద్వితీ 4:19)

మన కోసం మన మనుగడ కోసం మన జీవితాలలో మనమెలా మనలుకోవాలో తన పరిశుద్ధ గ్రంథములో వాయించి మనకిచ్చిన దేవునికెంత ప్రేమ మనపై. ఇది మన ఆలోచనలకు అందని విషయం.

*సూర్యచంద్రులారా... కాంతిగల నక్షత్రములారా... ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు. ఆయన వాటికి కట్టడ నియమించెను. ఏదియు దానినతిక్రమించదు* (కీర్త 148: 3-6)

ఆయన ఏర్పాటుచేసినట్లుగానే ఆనాటి నుండి నేటివరకును అవి స్థిరంగా తమ తమ విధులను తూచ తప్పకుండా నిర్వరిస్తున్నాయని, దేవుని కట్టడను భంగపరచుట లేదని మనం సులువుగా తెలుసుకుంటున్నాం. కానీ ఆయన స్వరూపంలో స్వతంత్రులంగా చేయబడిన మనం ఆయన కట్టడలను అతి సులువుగా అతిక్రమిస్తున్నామనేది ఎవరూ కాదనలేనిది. అందుకే మనలో ద్వేషం, పగ, వంచన మొదలగు చెడు గుణాలు తీవ్రమై మనకే ముప్పు తెస్తున్నాయి. మనందరం దేవుని కట్టడలను గౌరవించి దేవుని సహవాసంలో బ్రతుకుటకు ప్రయత్నించువారముగా మారుటకు ఇష్టపడుదాము. దేవుడు మనందరకును అటువంటి మనస్సు దయచేయునట్లు ప్రార్థిద్దాము - ఆమెన్ (అట్లవును గాక)

'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:
ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు
సెల్: 9866113513

మీ... మా...
క్రైస్తవనాడు
చందాదారులై
సువార్తకు
సహకరించండి
ఆధ్యాత్మిక మేలు
పొందండి

కమిషన్‌పై మార్కెటింగ్
చేయుటకు ఆసక్తిగలవారు
వెంటనే సంప్రదించండి.

సెల్: 98491 34647

అగాపే క్రైస్తవ వివాహవేదిక

రక్షణ, మారుమనస్సు
పొందిన క్రైస్తవ విశ్వాసుల
కొరకు స్థాపించబడిన
క్రైస్తవ ఆధ్యాత్మిక
వివాహవేదిక



సంప్రదించండి: పాస్టర్ వేల్పుల సత్యనారాయణ,
3ఎఫ్ఎ-223, ఆటోనగర్,
విశాఖపట్నం-12, బిహెచ్‌పివి పోస్ట్

వసతి
నెలసరి ఆదాయం వున్న ఒంటరి వృద్ధ
క్రైస్తవులకు (పురుషులకు) వైద్యం తప్ప,
'పూర్తి సేవలతో భోజన వసతులు కేవలం
నెలకు రూ. 2,400/- మాత్రమే!
వివరాలకు : సైమన్ డేవీ
సెల్ : 9247181897
(రాత్రి 8 నుండి 10 వరకు)

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

# మినిస్ట్రీలు

ధారావాహికం-4

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

### ✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను

దేవుని వాక్యములు మననోటంట వస్తే ఆయన పేరుచెప్పుకొని ఆయన కొరకు బ్రతకని వారిని నాశనానికి గురిచేస్తాయి. ఒకసారి దేవునివలన నమ్మబడి ఆశీర్వదించబడితే ఆయన సువార్తకు అవసరమైన వాటిని ఆయనే సమకూర్చుననే విషయం నేడు మనకు సుస్పష్టంగా కనబడుతుంది. అలా కూడిన వాటివల్ల ఎవరైనా నాది, నేనను నట్లు అహంభావం ప్రదర్శిస్తే ఆయన ఘనమైన మాటలు మన నోటిద్వారా లేక రాతల ద్వారా వారికి చెప్పబడితే వారు మారాలి. అట్లు మారుటకు ఇష్టపడక, తన్నుతాను దేవుని యెదుట తగ్గించుకోకపోతే దేవుని ఆశీర్వాదాలుండవు. ఆపి వేయబడతాయి. అలాంటి ప్రసిద్ధి చెందిన సేవకులెందర్నో ఈ రోజుల్లో తమ ఆధిక్యతను కోల్పోవుట మనం చూస్తున్నాం. వారిని గూర్చి వింటు న్నాం. వారు ఒకప్పుడు ఘనులే మరి ఇప్పుడు వారి పరిస్థితేంటి? దేవుని సహాయం పొందినంతకాలం మేమే రాజులం, దైవాశీర్వాదాలు పొందిన వారం అనుకునే అమాయకులు వీరు. దేవుని ఆశీర్వాదం 'ధనం' కాదని బైబిలు చెప్తున్న విధానం వీరు గ్రహించారంటారా? లేదనే చెప్పవచ్చు. ధనవంతులైన ఎందరో క్రైస్తవులు శాంతి సమాధానాలతో ఉన్నారంటారా? శాంతి సందేశంతో లోకానికి శాంతి అని ప్రకటించుకొను వారెందరో వారి జీవితాలలో సమాధానం వెదుక్కుంటున్నారని మనలో అనేకులకు తెలిసిందే. ధనాన్ని ప్రేమించువారెవరైనా క్రీస్తు ఇచ్చు సమాధానం పొందుటకు అర్హులు కాలేరు. ఎందుకు ఒకనాటి ఘనులైన వీరికి నేటి ఈ పరిస్థితి. ఇప్పటి క్రైస్తవ ధనవంతులెందరో క్రీస్తు సువార్తకు సహకరించక తమ ఆస్తులను పెంచుకుంటూ పోతే రాబోయే రోజులలో ఎదుర్కోవలసినది కూడా అటువంటి గడ్డు పరిస్థితే సుమా! క్రీస్తు మాటలు పెడచెవిన పెడితే తప్పుతుందా ఈ బాధ? ధనవంతుడు పరలోక రాజ్యానికి అర్హుడు కాడు అని పలికిన క్రీస్తు మాటను వీరు సేవలో ధన సంపాదనలో పడగానే మర్చిపోయారని సులువుగా చెప్పవచ్చు. క్రీస్తు సేవ ముసుగులో ఎక్కడ చూసినా వీరి ఆస్తులే. వాటిని కాపాడుకొనుటకు పడరాని పాట్లు ఎన్నని చెప్పగలం. క్రీస్తు కొరకు ఆత్మలు సంపాదించువారమని వీరెప్పుడో మరచిపోయారు. తమ కుటుంబాలకు తరతరాల సరిపడా ఆస్తులు ఏ విధంగానైనా కూర్చుకోవాలి అనే ధ్యేయం వీరి ప్రవర్తనలోను బోధల్లోను ప్రస్ఫుటమవుతుందని ఆంధ్రా అంతటా కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. ఒకప్పుడు వీరిని నమ్మి విదేశీయులు మరియు మన వాళ్ళలో గొప్పవారు వీరికి ధనసహాయం క్రీస్తు సువార్త కొరకు అందిస్తే దాన్ని వీరి కొరకు వాడుకొని సొంతాస్తులు కూడబెట్టుకుంటున్నారని నిజ క్రైస్తవులు చెప్తున్నారు. వీరికి ధనం పెరుగుట వల్ల సంఘాలలో పెద్దలకు గౌరవం లేకుండా పోతుందని, ఎగతాళి చేయబడుతున్నారని అందువల్ల వారిలో అనేకులు విడిపోయి వేరే కుంపటి పెట్టుకుంటున్నారనే మాట ఈ మధ్యకాలంలో బహుళ ప్రాచుర్యంలో ఉంది. పైవిధంగా అనవసరంగా ఉపయోగకరంకాని ఆస్తిని కూర్చుకొన్న వారెవరైన బైబిలు ప్రకారం క్రీస్తు ద్రోహులే సుమా! ఒకప్పుడు ఇటువంటి ఘనులలో అనేకులు ఎలా జీవించేవారు, వారి స్థితిగతులేంటి అనేది తెలియనిదెవ్వరికి. కూర్చుకున్నది సక్రమంగా వాడబడితే మంచిది. కూర్చుటయే తమ బ్రతుకుకాలంలో పరమావధిగా భావిస్తే వీరి ఎదుటనే వీరి కుటుంబాలవారు ఆస్తి కొరకు తగువులాడు కొనుట వీరు చూచు రోజులొస్తాయనుట పెద్ద వింతేమీ కాదు. తండ్రులు సంపాదించినది పిల్లలకు చెందక అల్లుళ్ళకు చెందవచ్చు. లేక అన్యులకు చెందవచ్చును. ఎవరికీ చెందక కోర్టు తగవులలో ఉండి వీరికి మానసిక క్షోభ మిగల్చవచ్చు. ఇన్ని బాధలకు లోను కాకూడదనే గదా యేసుక్రీస్తు తన బోధలలో మనకోసం అనేక జాగ్రత్తలు చెప్పారు. ఆయన భవిష్యత్తు ఎరిగిన వారు కాబట్టి తన గ్రంథంలో అన్నిటిని వ్రాయించి మనపై గల తన అపార ప్రేమను చూపారు. ఎన్నో ప్రాంతాలలో అక్రమంగా సువార్త కొరకు వాడని ధనంతో తమ కొరకు కొనుక్కొన్న ఎన్నో ఆస్తులు నేటి దినాలలో అమ్మకానికి పెడుతున్నారని తెలుస్తుంది. కొనుటెందుకు, అమ్ముటెందుకు ఆలోచించండి. ఆంధ్రాలో అన్ని ప్రాంతాలలోను బీదలైన సేవకులు, సువార్తికులు ఉన్నారు. వారికైనా వీరు సహాయం చేస్తే సువార్త ఎప్పుడో విస్తరించేది. క్రీస్తు కొరకే కదా వీరికి ధనం ఇవ్వబడింది. అదే ధనాన్ని క్రీస్తు కొరకు వాడుటకు వీరి భాదేంటి. ఒకవేళ అలా వాడితే క్రీస్తుకు అన్యాయం చేసి కూర్చుకున్న వీరి ఆస్తులు తరిగి పోతాయని వీరికి భయమేమో, సైకిలు త్రొక్కుటకు కూడా గతిలేని మమ్మల్ని క్రీస్తు అలా చేసాడు, ఇలా చేసాడు అని ఆయన గూర్చి కనీసం గౌరవం లేకుండా వాడు, వీడు అను ఏకవచనం ప్రయోగిస్తూ దొంగసాక్ష్యాలు చెప్తుంటారు.

ప్రభువు మా కెంతో మేలు చేసారు. అని ఆయన గూర్చి చెప్పుటకు నోరు రాదా అనేకులకు, అదే వీరి తండ్రులను, తల్లులను, మరెవరైనా లోకాధికారులను గూర్చి చెప్పునపుడు మాత్రం 'వారు' అని బహు వినయం చూపుతారు. మన ప్రభువైన యేసుక్రీస్తు వారందరికంటే తక్కువవారా? అట్లనరాదు ఆయనే సర్వోన్నతుడు, శాసనకర్త. విశ్వాసులు ఇప్పటినుండైనా పై విధంగా మాట్లాడుచూ బోధించువారిని నిలబెట్టి ప్రశ్నించండి. క్రీస్తుకు ఘనకీర్తిని తెచ్చుటకు ప్రయత్నించండి. మనం ఆయనను ఘనపరిస్తే ఆయనే మనలను మహిమ పరుస్తారు.

రాబోయే సంచికలో అక్రమంగా ఆస్తులు కూర్చుకొని, నిరుపయోగంగా వాటిని విడిచిపెట్టి ధనవంతులుగా చలామణి అవుతున్న క్రీస్తు సేవకుల ముసుగులో ఉన్నవారి వివరాలు వస్తాయి. మీరందరు చదివి వారెంతటివారైననూ భయపడక క్రీస్తుకొరకు వారిని నిలదీయండి. సేవకు సహాయకులుగా వారిని మలచండి. అలాగుంటేనే కదా అన్యుల మధ్య ఆయన నామం దూషించబడకుండా ఉంటుంది.

ఆడంబరమైన గృహోపకరణాలు, వాహనాలు, వస్త్రాలు చెప్పకండి మరి వీరి దర్జా అంతా ఇంతా కాదు. ఏ ఉద్యోగం కాని, ఏ వ్యాపారం కాని చేయరు. కుటుంబాలలో ఎవరూ ఆదాయం వచ్చే మార్గాలలో ఉండరు. విలాసవంతమైన జీవితాలలో మాత్రం వీరు ముందుంటారు. ఎవరైనా అడిగితే వెంటనే క్రీస్తుకృప అంటారు. అన్ని విషయాలు బైబిలు ప్రమాణంగా వివరించబడతాయి చదివి గ్రహించాలనే మా అభిప్రాయం. మేము చేస్తున్నది సద్విమర్శను వారు తెలుసుకోవాలి, దిద్దుకోవాలి. బైబిలునందు లేనిదాన్ని బట్టి మేము ఏమియు వ్రాయుట లేదు. చదువరులు బాగుగా గ్రహించాలి. బైబిలు నందున్న దాన్ని బట్టియే కథనాలు వ్రాయబడుచున్నాయి. మీకేమైనా సందేహమొస్తే తగు వివరణ బైబిలు ప్రామాణికంగా పొందగలరు.

***✶ నా (దేవుని) వాక్యములు వారిని కాల్చునట్లు నీ నోట వాటిని అగ్నిగాను, ఈ జనమును కట్టెలు గాను నేను చేసెదను.***

నిజ క్రైస్తవులు పై దేవుని లేఖనాన్ని నెరవేర్చుటకు తమ బ్రతుకుకాలంలో ప్రయత్నిస్తారు.

గమనిక : ✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

***విశాఖలో గల కొన్ని ప్రముఖ మినిస్ట్రీలు - వాటి అధిపతులుగా పరిగణింపబడుతున్నవారు***

*కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ - సరోజనీ దేవదాస్*
*ఎంజి ఇండియా ఇంటర్నేషనల్ - అరుణ్‌కుమార్ మహంతి*
*క్రిస్టియన్ లైఫ్ సెంటర్ మినిస్ట్రీస్ - సుధీర్ కె.మహంతి*
*లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ - పి. యేసుపాదం*
*యుసిఐఎం - కె.ఆర్.సింగ్*
*ఫెయిత్ హోమ్ మినిస్ట్రీస్ - యనమల ఐజక్*
*న్యూ కవినెంట్ - ఎం.ఎ.పాల్*
*జీసస్ హీల్స్ మినిస్ట్రీస్ - డా॥లూక్*

# 'క్రైస్తవనాడు' విజ్ఞాపన

### ✶ లోలోపల ప్రేమించుట కంటే బహిరంగంగా గద్దించుట మేలు

ప్రియమైన దేవునివారలారా!

'క్రైస్తవనాడు'లో మొదటి నుండి ఇప్పటివరకు వ్రాయబడిన కథనాలు నూటికి నూరుపాళ్ళూ నిజాలే! మేమెవ్వరి గూర్చి వ్రాసినను అవన్నియు సత్యదూరములు కావని ఎటువంటి సమయమునందైనను నిరూపించుటకు సంసిద్ధులంగా ఉంటామని పత్రికాముఖంగా తెలియజేయుచున్నాం. అయినను ఏ పనీ పాటు లేని కొందరు సేవాముసుగులో అనేక చోట్ల పత్రికను గూర్చి కాకాపత్రికని, బాకాపత్రికని చెప్తున్నారని తెలిసింది. ఈ విషయంలో మేము ఎటువంటి నిరూపణకైనా సిద్ధమని మరొకమారు తెలియజేస్తున్నాం. క్రీస్తుని ప్రేమించి ఆయనకై శ్రమపడి తమ కష్టార్జితాన్ని ఖర్చు చేయు ఎవ్వరినైనను క్రైస్తవనాడు ఎత్తిచూపుతుంది. అది మా బాధ్యత కూడా. సేవాభావం కలిగి సువార్తకు సహాయమందించు వారందరిని గూర్చి 'క్రైస్తవనాడు' చెప్తుంది. అనవసరంగా మేమెవ్వరినీ పొగుడుట లేదు. వారు చేస్తున్న దాన్ని మేము చూపుటే పొగుడుట అని వారనుకుంటే వారి కంటే అమాయకులు మరెవ్వరూ ఉండరు. ఏమీ చేయనివారిని అన్ని చేస్తున్న వారిగా చూపితే పొగుడుట అంటారు. పొగుడుటంటే ఏమిటో ఎరుగని వారే కువిమర్శలు చేస్తారని నిజ క్రైస్తవుల అభిప్రాయం.

'క్రైస్తవనాడు'లో మొదటి పేజీలో ప్రభువును అనేకరకాల పేర్లతో ఘనపరుచుట, 'చాకిరేవు' శీర్షికలో తప్పుగా ప్రవర్తించువారిని వాక్యప్రకారం సరిచేయుట, 'బైబిలు ప్రాముఖ్యత'ను గూర్చి చెప్పుట, 'దేవునిజ్ఞానం-మానవ విజ్ఞానం' లో చదువుకున్న వారికి మేలు కలుగునట్లు శాస్త్రవేత్తల పేర్లతో సహా వ్రాయుట... ఇంకా ఎన్నో విజ్ఞాన సంబంధ విషయాలు, వాక్యానుసార జీవన విధివిధానాలు ప్రకటించుట వారికి కనబడలేదందుమా? వారికవన్నియు కనబడకుండ ఈ యుగ సంబంధ దేవత వారి మనో నేత్రాలను మూసివేసిందందుమా? అటువంటి వారెవరైనా లేఖనాల ప్రకారం వారి జీవితాలను మార్చుకోవాలనే మా ఉద్దేశ్యం. ఎందుకంటే క్రీస్తు సువార్త సేవ పాడవరాదని, మరింత బలపడాలనే మా ఉద్దేశ్యం. ఇందుకు ప్రభువైన యేసుక్రీస్తే మాకు ఆదర్శం. ఇస్కరియోతు యూదాను గూర్చి ప్రభువుకు తెలిసినను ఆయన వాని పేరును మిగిలిన శిష్యులకు బయల్పరచలేదు. ఆయనే తన శిష్యులకు యూదా ఆలాగు చేస్తాడని చెప్పితే ఆ శిష్యులు అప్పుడే యూదాను ఏమి చేసుండేవారో మీకు నేను వివరించనక్కర్లేదు. అందువలన ప్రభువు చేస్తున్న సేవాపరిచర్యకు ఆటంకం ఏర్పడి ఉండేదనుటకు మనకెటువంటి సందేహమక్కరలేదు. అందును బట్టి ప్రభువు చివరివరకు యూదాను మార్చుటకే ప్రయత్నించారు. యూదాను చెలికాడా అని కూడా సంబోధించారు. ఎంత గొప్ప మనసు ఆయన కలిగివున్నారో ఇందును బట్టి యైనను మనం అర్థం చేసుకోవాలి. ప్రభువు తన పరిచర్యను ఆలాగు నడుపుటచే ఆ సేవ ప్రపంచమంతా విస్తరించి, మనవరకూ వచ్చింది, మనకు మాదిరికరంగా వర్ధిల్లింది. లేకపోతే అప్పుడే సేవ ముక్కలై ఉండేదనుటకు ఆస్కారముంది. అందుకారణంగా మేము ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా బాధపెట్టము. అందరినీ ప్రేమించేవారముగా ఉంటూ లేఖనానుసారంగా వివరిస్తున్నాము. అవి ఎవరినైనను బాధపరిస్తే అందుకు మేము బాధ్యులం కాము. క్రైస్తవులమైన మనం జీవించవలసింది లేఖనానుసారంగానే కాబట్టి లేఖనానికి అనుకూలంగా మనం మారాలి. అంతేగాని లేఖనాన్ని మార్చలేము కదా! మేము వ్రాసిన వాటిలో మీకేమైనా బైబిలుకు వ్యతిరేకంగా కనబడితే ప్రశ్నించండి. మీ బ్రతుకులకు వ్యతిరేకంగా అనిపిస్తే లేఖనానికి అనుకూలంగా మీరే మారాలి సుమా! దేవుని పనిలో నిమగ్నమైన మమ్మును సద్విమర్శలతో ముంచెత్తండి. మేము సంతోషంగా స్వీకరిస్తాము. ప్రభువును ఎందరు ఎన్నను కున్నా ఆయన దేవుని పనిని సంపూర్ణంగా ఎలా నెరవేర్చు కుంటూ వెళ్లారో బాగుగా ఎరిగినవాళ్లం. అదే ఒరవడిని మేము పాటిస్తున్నాం. మేమెవ్వరి గూర్చి వ్రాసినను, ఎవరిని గూర్చి ఘనులని చెప్పినను అవి నూటికి నూరు పాళ్లూ నిజాలే సుమా! వారు చేసినవి మాత్రమే చేసారని చెప్తున్నాం. చేయునివి చేశారని చెప్పుటకు 'క్రైస్తవనాడు' బాకా పత్రిక కాదు. 'క్రైస్తవనాడు' దేవుని ఘనమైన వాక్య వివరణలను ఆంధ్రా అంతటను క్రైస్తవుల ఇంటింటికి పంపుతూ దినదినాభివృద్ధితో ప్రభువు దయవల్లను, మనుష్యుల దయవల్లను వర్ధిల్లుతున్న పత్రిక. నిజాయితీ గల రాతలకు 'క్రైస్తవనాడు' పెట్టింది పేరని, ఆంధ్రా అంతటి నుండి మాకు వచ్చుచున్న ఉత్తరాలు, ఫోన్‌కాల్సే నిదర్శనం.

సువార్తలో మేము పాలివారముగా ఉంటూ సహకరిస్తున్నామని మీకనిపిస్తే మమ్మును బలపరుస్తున్న వారిని గూర్చియు, 'క్రైస్తవనాడు'ను గూర్చియు ప్రార్థించండి.

సువార్తను చేయువారిని బలపరచువారే క్రైస్తవులు. మీరు కూడా మీ సంఘాలలో చేయు కార్యక్రమాల వివరాలు తెలిపి 'క్రైస్తవనాడు'లో ప్రకటించుకోండి. ఆలాగు మనందరం కలసి జీవించుట క్రీస్తునందు మనకాశీర్వాదం! ప్రార్థించండి!!

– ఎడిటర్

RNI APTEL/2006/17980






ప్రసంగిస్తున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్, యు.పి.ఎఫ్. ఫౌండర్ & డైరెక్టర్

# శ్రీకాకుళం జిల్లా బత్తిలిలో పాస్టర్స్ కాన్ఫరెన్సులో ప్రసంగించిన బిషప్ డా॥ కె.జాన్‌పీటర్

## యుపిఎఫ్ ఫౌండర్ & డైరెక్టర్, విశాఖపట్నం



స్థానిక పాస్టర్లతో ఫోటోసెషన్‌లో పాల్గొన్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్ & యుపిఎఫ్ వారు

'క్రైస్తవనాడు' ప్రతినిధి, శ్రీకాకుళం

**సు**మారు 300 మంది పాస్టర్లు, పరిసర ప్రాంతీయులైన విశ్వాసులతో బత్తిలిలో 13-2-2007న పాస్టర్స్ కాన్ఫరెన్సు జరిగింది. స్థానిక పాస్టరు మరియు పోలీసైన పీటర్ కాన్ఫరెన్సు ఏర్పాటుచేశారు. విశాఖ నుండి సుమారు ఆరు గంటల ప్రయాణం. రోడ్లు సరిగా లేక ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ అని చెప్పలేం. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే! అయినా దేవుని మహా కృపను బట్టి ఆ పరిసర ప్రాంత పాస్టర్లు ఏర్పాటుచేసిన కాన్ఫరెన్సుకు బిషప్ డా॥కె.జాన్‌పీటర్ హాజరై వారందరినీ బలపరిచారు. ఆయన తన ప్రసంగంలో ఎఫెసీ 2:19-22 వరకున్న లేఖనాన్ని ధ్యానిస్తూ వివరించారు.

**కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులువై యుండక పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని ఇంటివారునై యున్నారు** (ఎఫె 2:19).

ప్రియులారా! కాబట్టి అని లేఖనానికి ముందుగా వ్రాయించిన పదం వల్ల మనం మునుపెల్లా ఉన్నవారమైనను ఇకపై మాత్రం దేవుని పిల్లలంగా లోకానికి కనబడునట్లు జీవించాలని చెప్పారు. యేసుక్రీస్తుని రక్తం బట్టి మనందరం దేవునికి సమీపస్థులుగా మారి దేవుని ఇంటివారమైనాము. మనలో పాతవి గతించాలి. అవన్నియు క్రీస్తు రక్తంలోకడుగబడ్డాయి. క్రీస్తు మనందరను తన రక్తంతో పరిశుద్ధ పరిచి దేవునితో ఏకం చేశారని చెప్పారు. రక్షణ కేవలం క్రీస్తునంగీకరించుట వలన రాదని, ఆవిధంగా మనకు వున్నత దశరాదని చెప్పారు. రక్షణంటే సామాన్యమైనది కాదని, దానివల్ల మనం దేవునికి వారసులంగా తీర్చిదిద్దబడ్డామని అందును బట్టి మనం మహిమగా ఉండువారమని, పరిశుద్ధ జనంగా పిలవబడువారమని గుర్తెరిగి జీవించాలని, అలా జీవిస్తే రక్షణకు పాత్రులని హితవు చెప్పారు. రక్షణను చిన్నదిగా తలచొద్దని చెప్పారు. దానివలన దేవుని సంకల్పం మనలో మహిమగా మార్చబడిందని గుర్తుంచుకోవాలని పలికారు. క్రీస్తే ఆ కార్యము చేయకపోతే మనకు రక్షణే లేదని చెప్పారు. క్రీస్తు మన పట్ల చేసిన కార్యం మనం ఎల్లప్పుడు గుర్తుంచుకొని జీవిస్తే మనం ఎక్కడుంటే అక్కడ దేవుని సన్నిధానం ఉంటుంది. అలాగు మనముంటే అప్పుడు బత్తిలి, విశాఖ, భారత్, అమెరికా లాంటి బేధాలుండవని మనమంతా ఒకింటివారమై పోతామని చెప్పారు. మన ఇంటిపేరు దేవునిదవుతుంది. మనం ఆయన గృహస్థులంగా జీవిస్తామని చెప్పారు. ఆలాగు జీవించువారికి ఈ లోకాశలతో ఎట్టి సంబంధం ఉండదని గుర్తుచేశారు. మన నిరీక్షణ పరలోకమేనని, మనం వున్నది దేవుని రాజ్యమని అందరికి తెలిసినట్లు మన జీవనం సాగాలని చెప్పారు. ఆలాగుండుటే క్రైస్తవ జీవితానికి అర్ధం, పరమార్ధ మని హితవు చెప్పారు. మనలో దేవుని సంకల్పాలు అభివృద్ధి చెందించుకోవాలన్నారు.

ప్రభువైన యేసుక్రీస్తు మనలను దేవుని ఇంటివారముగా కట్టుచుండగా మనం లోబడి జీవించాలి. మన జీవితాలు ప్రత్యేకంగా అందరకు కనబడాలి. దేవాలయాలుగా మనమే లోకులకు కనబడాలి. సజీవమైన



బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్ & యుపిఎఫ్ వారు

రాళ్లవలె మనం దేవుని ఆలయంగా మార్చబడాలి. క్రీస్తువారిగా మనలో వృద్ధి కనబడాలి. లోకసంబంధ కట్టడాలలో దేవుని నివాసం ఉం డదు. పరిశుద్ధాత్మ మూలంగా మనం అభివృద్ధిలో పాలివారమై దేవుని ఆలయంగా మార్చబడుచున్నామని అనుక్షణం మనం గుర్తుంచుకోవాలి. మన ప్రవర్తన ద్వారా అనేకులకు సువార్త చెప్పగలిగినట్లు ఉండాలి. క్రీస్తునెరుగని వారెందరో ఆయననెరిగినట్లు చేయాలి. సర్వజనుల కొరకు మనం ప్రార్ధన చేయువారముగా ఉండాలి. మనందరము ఆలాగు జీవిస్తే ఈ బత్తిలి ప్రాంతమంతా క్రీస్తు సువార్తా పరిమళం వికసించి వర్ధిల్లుతుంది. అందరు దేవుని ప్రేమను మహిమను తెలుసుకుంటారు. యేసుక్రీస్తు చేసిన రక్షణా కార్యక్రమం వల్ల దేవుడు మనకు ఇటువంటి జీవితం ఇచ్చారు. మనమొక పత్రికలాగ లోకానికి కనబడాలి. క్రీస్తు కొరకు మన జీవితాలలో హింస, వేదనయైనను సంతోషంగా భరించాలన్నారు. అపుడే ఆయన ఆత్మ మనపై నిలిచి ఉంటుందని గుర్తుచేశారు. చివరగా చెప్తూ... మనకు ఇల్లు, ఆస్తులు అన్నీ వున్నాయని అనుకుంటే అవి క్రీస్తువారముగా మనకు గుర్తింపు తీసుకురాదు. క్రీస్తువారమని అనిపించుకోలేము. క్రీస్తుకు నిజసాక్షులుగా ఉండాలని ఎల్లప్పుడు భయభక్తులతో జీవించాలి. సేవకులైన మీరందరును ఇవన్నియు గుర్తుంచుకొని సేవచేస్తే బత్తిలివాసులు క్రీస్తును తెలుసుకుని మారు మనసు పొందుటకు ఎక్కువ సమయం పట్టదని హితవు పలికారు. మీరంతా ఆ విధంగా దేవునికిని, క్రీస్తుకును మహిమగా మార్చబడుచున్నారో లేదో మీరే ఆలోచించుకోండని చెప్తూ తన ప్రసంగాన్ని బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ముగించారు. అనంతరం ఆ పరిసర ప్రాంత యువతులెందరో బాప్తిస్మం పొందారు. వారికి బాప్తిస్మం ఇచ్చుటకు ముందు కూడా వారు ఎంత పరిశుద్ధ జీవితం గడపాలో చెప్పారు. సంఘానికి, తల్లిదండ్రులకు ఆ యువతు లంతా పేరు ప్రఖ్యాతులు తెచ్చువారిగా జీవించునట్లు బాప్తిస్మం యొక్క ప్రాముఖ్యతను బిషప్ డా॥కె.జాన్‌పీటర్ విశదీకరించారు. పాస్టర్స్ కాన్ఫరెన్సుకు హాజరైన వారితో వారి కోరికపై ఆయన ఫోటోలు తీయించుకుని వారిని ఆనందపరిచారు.


**కొసమెరుపు :** బత్తిలి ప్రయాణంలో పెద్దదిమిలి వద్ద జీసస్ ప్రేయర్ హాల్ కాలిపోయిందని తెలిసింది. ఆ సంఘకాపరి పి.విజయకుమార్ అభ్యర్ధనపై వెంటనే స్పందించారు. యేసుక్రీస్తు మనసున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్ నూతనంగా నిర్మించుకొనుటకు తగిన సహాయం ఆయన స్థాపించిన యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, విశాఖపట్నం ద్వారా అందించారు. ఆయన చేసిన తక్షణ సహాయానికై వారు ఎంతో సంతోషించి దేవుని మహిమపరిచారు. <u>సంఘకాపరి, విశ్వాసులు ఆయన చేసిన దానిని గూర్చి ఆనందంతో చెప్తూ మేము ఆయనను గూర్చి విన్నది చాలా తక్కువేనని, ఇప్పుడు ఆయనను చూచి తెలుసు కున్నామని చెప్పారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు వారి పరిచర్య కొరకు ప్రతిదినం ప్రార్థించువారి సంఖ్య దిన దినం అభివృద్ధి చెందుననుటకు ఇటువంటి ఉదాహరణలు కోకొల్లలు, లెక్కింపరానివి. క్రైస్తవులుగా అటు వంటి వారి కొరకు వారి పరిచర్యల కొరకు ప్రార్థించవలసిన అవసరత మనకు ఎంతైనా ఉంది.</u>



యుపిఎఫ్ వారి సహాయం పొందిన పెద్దదిమిలి లోని కాలిపోయిన ప్రార్థనామందిరం

## బిషప్ డా॥కె.జాన్‌పీటర్, ఫౌండర్ & డైరెక్టర్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, విశాఖపట్నం వారిని గూర్చి

# విన్నదాంట్లో, చూసినదాంట్లో కొంత....




దేవుని కోసం ఆరాటపడేవారు అతిస్వల్పంగా మనకు తారసపడతారు. క్రైస్తవులలో ఎందరో ఆర్థికంగా ధనవంతులు కలరు. వారు అనేక మార్గాల ద్వారా ఆదాయం కూర్చుకోవచ్చు. కానీ బైబిలు చెప్పినట్లు దేవుని కార్యాలకు ఉదారంగా ఖర్చు చేయుటకు మనస్సులేనివారే అధికశాతంగా వున్నారని అనేకుల అభిప్రాయం. **<u>సువార్త బలంగా ప్రకటించబడుటకు తన వంతు బాధ్యతగా క్రీస్తు మనసెరిగి సహాయం చేయువారిలో విశాఖలో గల బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ సుప్రసిద్ధులనుటకు ఎటువంటి సందేహమక్కరలేదు.</u>** ఆయన గూర్చి ఎందరో సాక్ష్యమిస్తూ...ఆయన సుమారు నేటికి 18 సంవత్సరాల క్రితం నుండి తనకు కలిగిన దాంట్లోనే కొంత తన దగ్గరకొచ్చే వారికి, అవసరం వున్నవారికి సహాయమందించేవారని చెప్పారు. ఆ విధంగా ఆయన సేవ మొదలైందని, అది నేడు ఆంధ్రా అంతటా, దేశంలో అనేక చోట్ల నుండి ఆయన సేవాతత్పరతపై ఎందరికో మక్కువ ఏర్పడేటట్లు చేసిందని చెప్పారు. నేటి దినాలలో అధికశాతం ప్రజలు తమకున్న దాంట్లో ఎంతో కొంత ఎవరికైనా సహాయమందించుటకు ఇష్టపడువారిగా ఉండుటకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారు అధికంగా ఇష్టపడేది డా॥జాన్‌పీటర్ లాంటి సేవాభావం కలిగినవారినే. విశాఖలో ఆయన స్థాపించిన యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యుపిఎఫ్) ఆనాటి నుండి నేటివరకు ఆయనకు దేశవ్యాప్తంగా ఎందరినో అభిమానులకు తయారుచేసింది. **ఆ విధంగా ఆయన స్థాపించిన యుపిఎఫ్ దేశవ్యాప్తంగా వున్న లక్షలాది క్రైస్తవులకు అభిమాన సంస్థగా మారిందనుట అతిశయోక్తి కాదు.** ఆయన చూపే ప్రేమను పంచుకున్న వారందరూ యుపిఎఫ్ కొరకు అన్ని విషయాల్లోనూ తక్షణం స్పందిస్తుంటారు, ప్రార్థిస్తుంటారు. యుపిఎఫ్ ద్వారా బిషప్ డా॥కె.జాన్‌పీటర్ అసామాన్య విషయాలను అతి సామాన్యునిగా ఉంటూ చేయుటకు అదే కారణమని, అదే యుపిఎఫ్‌కు బలమని ఆయననెరిగినవారు బహు సంతోషంగా చెప్తుంటారు. సువార్తసభలు, సహాయ కార్యక్రమాలు యుపిఎఫ్ ద్వారా డా॥కె.జాన్‌పీటర్ చేయుటకు లక్షలాది మంది యుపిఎఫ్ అభిమానులు క్రీస్తు ప్రేమను బట్టి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని, వారి ప్రార్థన పట్టుదలలే కారణమని అనేకులు చెప్తుంటారు. ఆలాగు జీవించువారికి ప్రభువైన యేసుక్రీస్తు కృప మరి మెండుగా లభించునను విషయం క్రైస్తవులకు తెలిసిన సంగతే! **<u>ఆయన స్థాపించిన యుపిఎఫ్ సంస్థ ఆడంబరాలకు దూరం; ప్రేమ కరుణ వాత్సల్యాలకు బహు దగ్గర.</u>** యుపిఎఫ్ వారెన్ని ఘనకార్యాలు చేస్తున్ననూ, అడిగినవారికి వినమ్రంతో వారిచ్చు జవాబు... అవి దేవుని కార్యాలు, మేము కేవలం పనివారము మాత్రమే! ఆయన మాటలలో గల తగ్గింపు స్వభావాన్ని బట్టి **'తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చించబడునని'** ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాట బిషప్ డా॥కె.జాన్‌పీటర్ విషయంలో కూడా నెరవేరినట్లు సుస్పష్టంగా గోచరించనిదెవరికి? ఆయన యుపిఎఫ్ ద్వారా మరెన్నో దేవుని ఘనకార్యాలు జరిపించునట్లును, తగిన శక్తిని దేవుని యొద్ద నుండి పొందునట్లును ప్రార్థించవలసిన బాధ్యత ప్రతి క్రైస్తవ కుటుంబంపైనను ఉన్నదని ఎరిగి ప్రార్థించాలి. అటువంటి వారినెందరినో ప్రభువు తన మహాకృపను బట్టి దేశమంతా లేపాలని నేటి నుండే వేడుకుందాం- ఆమెన్ (అట్లవును గాక)



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20